Regd No N.44
M. 3513

విడిప్రతిక ౦౧ ౨

To Let

గోలకొండ పత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 103438

సంపుటము ౧౫ ❀ హైదరాబాదు దక్కను [illegible] వృషభాను ఫాల్గుణ శు ౫ [౨౬-౫-౧౩౫౩ ఫ] సోమవారము ● సంచిక ౨౧

లండనుపై జర్మను విమానాల దాడి

గతవారము జర్మను విమానాలు లండనుపైన దాడులు చేసినవి. అవి చేసిన విధ్వంసనములను చర్చిల్ ప్రధానిగారు చూచివచ్చినారు. ... లండనుపై దాడి చేసినారు.

"యుద్ధవార్తలలో మార్పు లెక్కువగా లేవు. స్టాలిన్ గత ... ప్రకటించినాడు. ... జర్మనులను ... మన దేశములో వారు గెలిచిన భాగములో ... తరిమి వేసినాము. హిట్లరు వర్గమువారు మాకున్నా మామిత్రులకున్నా ... చాలా చేస్తున్నారు. ... కాని మేము వారి శత్రులము"

ఇటలీ రంగములో ఉభయసేనలు గొప్ప యుద్ధానికై ... సముద్రముపై నుండి చాలా సైన్యం ... అవుతున్నదట. కాని శత్రువులు వాటిపై బాంబులతో ప్రయోగించుచున్నారట.

ఇతర రంగములో పసిఫిక్ సాగరములోను ఎక్కువగా మార్పు లేమియు కానరావు.

—

పత్రికా సంపాదకుల సమావేశం

రయ్యత్ పత్రికాలయములో గురువారం ... హైదరాబాదు పత్రికా సంపాదకుల సమావేశము జరిగెను. ... పత్రికా సంపాదకుల సంఘము ... ఏర్పాటు చేయుటకు ... తీర్మానించిరి.

విచక్షణ లేకుండా పశువులను చంపకూడదు

... పశువులను ... ప్రభుత్వము ... నిర్ణయించినారు.

—

తెలివితక్కువ ఆజ్ఞ

లాంబాయి మేయర్ గారును ప్రసిద్ధ కాంగ్రెసు వాదియగు ... పంజాబు ... ఆజ్ఞను ... నిరాకరించిరి. ... మీరు చెప్పినా తెలియదా. మీరు ... లేనా? ... అని గద్దించినాడు, ... సత్యమునకై ... ఆజ్ఞను ... సెలవు తీసుకున్నారు

—

తలంపూరు

(స్వ. వి.)

ప్రథమజిల్లా ... (అవ్వల్ తాలూక్దారు సాహెబు) గారు మొన్న దౌరా వచ్చిరి. ... తహశీల్ కచేరి ... తహశీల్ దాను ... వచ్చినారు. ...

లంగరవాయి

లంగరవాయిలో ...

లంగరవాయి

... సభ జరుపబడెను

... ఒక గీతమును వినిపించిరి.

అధ్యక్షుడు ... సభ గురించి ప్రస్తావన చదివి వినిపించెను.

—

అసెంబ్లీలో ప్రభుత్వానికి మరియొక దెబ్బ

—

రైల్వే రేట్ల హెచ్చింపుకు ప్రతికూలత

—

దాసుగారి తగ్గింపు తీర్మానము నెగ్గింది

—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి ౨౮

రైల్వే రేట్లను హెచ్చించినదానికై శ్రీ బి. దాస్ గారు (కాంగ్రెసు) ప్రతిపాదించిన తగ్గింపు తీర్మానమునకు అనుకూలముగా ౫౧ ప్రతికూలముగా ౨౬ ఓట్లతో నెగ్గినది. దాసుగారు తమ తీర్మానమును ప్రతిపాదించుచు, ప్రస్తుతము ౧౦ కోట్ల రూపాయల అధికాదాయమును కోరుచు, రైల్వే రేట్లను హెచ్చింపుచేయుటకు బదులు, మూలనిధిగా ప్రత్యేకింపబడుచున్న మొత్తములోనుండి ... తగ్గించుకోవచ్చునని చెప్పిరి. ఈ తీర్మానమున కనుకూలముగా ముస్లింలీగువారు, జాతీయవాదులు, ... కొంతమంది స్వతంత్ర పార్టీ సభ్యులు ఓటు ... ఫలితము తెలుపబడెను

...

... కలిగి తీర్మానమున కనుకూలత జరిగినది.

—

రూజ్వెల్టు ఓడిపోయినాడు

పన్నుల బిల్లుశాసనము అంగీకరింపబడ్డది

వాషింగ్టన్ ఫిబ్రవరి ౨౫

అమెరికా సెనేటులో ప్రవేశపెట్టబడిన పన్నుల బిల్లుశాసనము అధ్యక్షుడు రూజ్వెల్టు నిషేధించినాడు. తరువాత ప్రతినిధిసభ వారు దానిని ఓటుకు పెట్టగా బిల్లుకు అనుకూలముగా ... ఓట్లును వ్యతిరేకముగా ... ఓట్లు మాత్రమే వచ్చినందున అధ్యక్షుని నిరోధము ... పోతున్నది. ప్రతినిధిసభవారి ఫలితాన్ని సెనేటునకు తెలుపనపించారు. సెనేటులోను రూజ్వెల్టుకు అపజయము సిద్ధించింది. ... ప్రతికూలముగా ... ఓట్లు వచ్చినవి

సంయుక్తరాష్ట్ర ... కాంగ్రెసు ... చర్చను గురించి అధ్యక్షుడు ... అమెరికా శాసనసభ ... గౌరవమును ... సెనేటర్ ఆల్బెన్ బార్క్లీగారు అధ్యక్షుని ... బార్క్లీగారు ...

...

సికింద్రాబాదు ... శ్రీ ఆయుర్వేద ధర్మవైద్యశాల ... చికిత్స ... స్త్రీలు మరియు ... శిశువులు.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర ఫాల్గుణ శు ౫ సోమవారము

దేశమాత

ఎందరో స్త్రీలు భారతదేశములో చనిపోతారు. ధనశక్తి గలవారి స్త్రీలు చనిపోతే సానుభూతి తెల్పేవారున్నారు. ధనలక్ష్మి దాసులైనవారు మొసలి కంటినీరు వదలుతారు. అధికార ప్రబలుల స్త్రీలు చనిపోతారు. వారికిని సాక్రోశలేఖలు అందుతవి. అవి అధికార మహాకాళి యుపాసకులచే పంపబడును.

మహాత్మా గాంధీగారి భార్య శ్రీమతి కస్తూరీబాయిగారు పరమపదించిరి. అటు అమెరికావాసులు, ఇటు ఆఫ్రికా వాసులు, ఇంగ్లాండు వాసులు కూడా తమ విచారమును ప్రకటించిరి. ఇక భారతీయుల నడుగవలసినది లేదుకదా! హిందువులు, సనాతనులు, పెద్దమ్మలువారు, డిప్రెస్డ్ వారు, ముసల్మానులు, క్రైస్తవులు, పార్శీలు, సిక్కులు అందరున్నూ దుఃఖించినారు. కొందరు ముస్లిములు శ్రీమతి కస్తూరీబాయిగారు తల్లివంటివా రనిరి. అనేకులు ఆమె భారతదేశమాత యనిరి. ఈ విధముగా అనుటని ఎవ్వరున్నూ ఆక్షేపించలేరు కదా! ఆ దేశ గమనింపదగిన విషయము.

చావు సహజమైన ఘటనయే. కాని జీవితకాలములో అనేక మారులు అనేక సంవత్సరాలు జెయిలులో గడపిన దేశమాతగారు తుదకు జెయిలులోనే నిర్యాణమొందిరి! అదియే ముఖ్యమైన ఘట్టము. అట్టి నిర్యాణము మరింత పవిత్రమైనది.

సీత యేవిధముగా హిందూస్త్రీల కష్టాలకు మూర్తీభవించియుండిన మూర్తియో అటులే ఈ ఆధునిక కాలములో శ్రీమతి కస్తూరీదేవిగారు ఆధునిక భారతీయ స్త్రీల యుత్తమత్వమునకు ఆదర్శమైయుండిరి. సంపన్న కుటుంబములో జనించెను. సంపన్న కుటుంబములోనికి వెళ్ళెను. చదువురాదు. కాని సీతా సావిత్రుల చరిత్రను తనలో జీర్ణించుకొన్నట్టిది. స్వతంత్ర. కాని తనకన్న మొండిపట్టుదల గల భర్తకు తుదకు లోబడుచుండెను. భర్తగారి పోకడలు ఆమెకు అర్థము కాకుండెను. కాని పతివ్రతయగుటచే విధిలేక భర్త యాజ్ఞలకు లోబడుచుండెను. సుఖముగా జరిగినట్టిదికాని భర్త యగ్నిపరీక్షకు బద్ధురాలగుచూ వచ్చినది. గాంధీగారు రఘువంశ ప్రభువుల వంటివారు,

శైశవేభ్యస్త విద్యానాం
యౌవనే విషయైషిణాం
వార్ధకే మునివృత్తీనాం

అనునట్టివారు. దంపతులిరువురును ఇంచుమించు 30 సంవత్సరాల క్రిందటనే వానప్రస్థములో చేరిరి. ఒకమారు కవ్వరో గాంధీగారి సేవచేయుచున్న శ్రీమతి కస్తూరీబాయిగారిని చూపించి "వీరెవ్వరు, మీతల్లిగారా?" అని తెలియక అడిగినారు. "అవును, ఇప్పుడు నా తల్లియే. సందేహములేదు" అని మహాత్మాగాంధీగారన్నారు. ఇట్లన వచ్చునా? అని భారతీయులు సందేహింతురేమో. ధర్మరాజు తన భార్య ద్రౌపదిని గూర్చి యేమన్నాడో వినుడు.

"ఇయంహి నః ప్రియా భార్యా
ప్రాణేభ్యోపి గరీయసీ
మాతేవ పరిపాల్యా చ
పూజ్యా జ్యేష్ఠేవ చ స్వసా"
— (భారతం, విరాటపర్వము)

ద్రౌపదినాకు తల్లివంటిది పైగా అక్కవంటిది అని ధర్మరాజనెను. గాంధీగారికి పూజ్యురాలైనది తల్లివంటి శ్రీమతి కస్తూరీబాయిగారు. అందుచేత మాత్రమే ఆమె దేశపూజ్య కాలేదు.

ఆమె సర్వత్యాగము చేసెను. ఆమె సంతతివారు పలుమారు జైళ్ళలో పడిరి. దేశసేవకై తనకన్న సంతానమును అర్పించిన వీరమాత.

వంశపారంపర్యేణ సంక్రమించిన తన సనాతన భావాలను దేశసేవకై బలియిచ్చినది. గాంధీగారి సేవచేయుట అసిధారావ్రతము వంటిది. ఆనేవలో నెగ్గినది. నిగ్రహానుగ్రహసమర్థుడగు పురుషోత్తముడు ఆమె నిర్యాణముపై కన్నీరు కార్చెను. భారతదేశసంతతియు కన్నీరు కార్చినది. దేశమాతకై అశ్రుతర్పణమిచ్చినది. ఆమెకు అమృతత్వము సిద్ధించినది.

సంతాపము.

౨౩-౨-౪౪ శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారి మరణమునకు పౌరులు దుఃఖించుచు ఓరుగల్లులో మున్నగు చోట్ల సభలు జరిపిరి...

౨౩-౨-౪౪ తేదిన సుభాషపత్రికాలయములో కార్యకర్తలు గూడి శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారి మరణమునకు ఆత్మశాంతికై ఈశ్వరుని ప్రార్థించుచు, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపతీర్మానించిరి.

౨౩-౨-౪౪ తేదిన లాలమిందిగేశ్వ రాలయములో ఓరుగల్లు పట్టణపౌరులు సమావేశమై శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించుచు వారికి సానుభూతి తెలుపతీర్మానించిరి.

౨౪-౨-౪౪ తేది ఆర్యవైశ్యసేవాసంఘము వారు వారి సార్వజనిక సభలో శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారి నిర్యాణమునకు ఖేదపడి, వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపతీర్మానించిరి.

౨౪-౨-౪౪ తేది ఆర్యవైశ్యసంఘము వారు శ్రీమతి కస్తూరీబాయి గాంధీగారి మరణమునకు దుఃఖపడుచు వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించిరి. వారికుటుంబమునకు సానుభూతి తెలుప తీర్మానించిరి.

బీబీసీ అనగా బ్రిటిషుబ్రాడ్‌కాస్టింగ్ కంపెనీయో ఏమో పత్రికలన్నిటికి వార్తలు పంపేదియో మనకు తెలియదుకాని శ్రీమతి కస్తూరీబాయిగారి మరణవార్తను మాత్రం ఒక్కమాటైనా చెప్పలేదు. ఆ మొదటి వార్తలు రాకపోతేనే ఆమెను గూర్చి నిష్ఠురముగా (వారి) తమ సానుభూతిని ప్రకటించెను.

ఓంజండా ఊరేగింపు

హైదరాబాదు నగరములో మహావీరజండాగ నాడు ౧౦ మార్చినాడు కిసన్‌గంజ నుండి ఆర్యసమాజమునుండి పూర్వమువలెనే ఓంజండా ఊరేగింపు జరుగును.

సంస్కృత పాఠశాల

మహబూబ్‌నగర౦ ౨౯—౨—౪౪

స్థానికముగ ఎన్నియో సంవత్సరాలనుండి సంస్కృత పాఠశాల నుండి ఎర్పరుచుటకు జీవభావము ఉత్పన్నమైనను ఆంధ్రభాషాభిమానులకెల్లరకు గర్వకారణమైనదే. శ్రీమాన్ కృష్ణమాచార్యగారు పాఠశాల స్థాపించి ఉచితముగా బోధించుటకు సిద్ధపడినారు. ఇట్టి ప్రయత్నించుచున్నారు చుండగా, విద్యాశాఖ ప్రోత్సాహము చేయుచున్నారు. సంస్కృతాభివృద్ధికొరకు మండలపరిషత్తు, ఉర్దూ మాధ్యమ భాషాప్రవీణులు కూడ తమ యోగ్యతావశ్యకములో ధనమును శ్రీమంతులు సహాయము చేయుచు మహబూబ్‌నగరములో పాఠశాలను స్థిరపరచుటకు పాటుపడవలసిన యావశ్యకత యున్నది.

> ## కౌల్దారు శాసనం వస్తున్నది
>
> హైదరాబాదులో కౌల్దారుశాసనమును శాసనకర్తలు యోచించియుండిరి. దానిని మ. ఘ. వ. నిజాంగారి సంతకానికి గాను రెండు మూడు వారాల క్రిందట పంపుకొన్నారు. శ్రీవారి సంతకము అంతలోనే కాగలదని, రెండు మూడు వారాలలో ఇది శాసనమై అమలులోనికి రాగలదనియు వినవచ్చుచున్నది. కౌల్దారు శాసనవివరము తర్వాత సాధకబాధకాలు రెండు మూడు వారాల తర్వాత గోలకొండ పత్రికలో ప్రకటింపబడెను.

మన్ననూరు తాలూకా మహబూబ్‌నగరు

౧౧-౨-౪౪ తేదీ ఆదివారము 3గం|| లకు ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యులు శ్రీ కొండపల్లి గోపాలరావు అధ్యక్షత సమావేశమై కార్యకర్తలను ఎన్నుకొనినారు.

౧౨-౨-౪౪ నర్సింహారావు పేట తాలూకా మహబూబాబాదు సోమవారం ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యుల సమావేశమై శ్రీకృష్ణమూర్తి శ్రీవాసులు అధ్యక్షతన మూడు కార్యకర్తలను ఎన్నుకొనబడినారు.

౧౪-౨-౪౪ బుధవారము సాయంత్రం ౫ ఘంటలకు ఇల్లెందులో తాలూకా మహబూబాబాదు ఆంధ్రమహాసభ సభ్యులు శ్రీ సీతారామాచారి అధ్యక్షత కార్యకర్తలు ఎన్నుకొనబడిరి.

బాలికల ఉన్నత పాఠశాల నారాయణగూడెం

బాలబాలిక ప్రభుత్వమువారు చిత్రలేఖన పరీక్ష (ఇంటర్మీడియటు) లో క్రింది బాలికలు నారాయణగూడాలో బాలికల పాఠశాలవారు ఉత్తీర్ణులైనారు. శ్రీమతి సరళా, మాలతీ సిన్హ, ప్రఫుల్లకుమారి, శ్రీమతి కె. ప్రమీలమ్మ.

ఎనిమిదో అఖిల భారత రైతు మహాసభ బెజవాడ.

ఈమహాసభ గత మార్చి నెలలో బెజవాడయందు జరుగనున్నది స్వామి సహజానందసరస్వతి మరియు రాహుల్ సాంకృత్యాయన్ (బీహారు) బంకిం ముఖర్జియు ముజఫర్ అహమ్మదు (బెంగాలు) బాబా సోహన్‌సింగ్ భకన పంజాబు పి.సి. జోషి మరియు డాక్టర్ అధికారి (బొంబాయి) మొదలగు రైతుమహోద్యమ నాయకులు మహాసభలో పాల్గొనదలచియున్నారు. ఒక లక్ష మందికి మహాసభకు హాజరయ్యెదరు. ౫౦౦౦౦ల ఆహ్వాన సంఘసభ్యులు తమ సహకారము ఇచ్చెదరు ... సన్నాహాలు గావించుకొనుచున్నారు.

అఖిల భారత పశువుల ప్రదర్శనము బెంగాలు క్షామ ప్రదర్శనము బెంగాలు సుప్రసిద్ధ చిత్రకారుడు చిత్తప్రసాదుగారిచే ఏర్పాటు చేయబడును.

ఈ సభకు ఆంధ్ర దేశపు జిల్లాలు పంపిన కళాకారుల ప్రదర్శనము.

బొంబాయి ప్రదర్శనము యూనియన్ ఇంజనీరింగ్ వారు ఏర్పాటు చేయబడినది ప్రదర్శనము.

ఆంధ్రదేశము విభిన్న జిల్లాల ప్రదర్శనములు అఖిల భారత మహాసభ జరుగుచున్న అఖిల భారత రైతునాయకు లందరు హాజరౌతారు. తెలంగాణావాసులు అరుదుగను భారతదేశ రైతాంగము ఏవిధముగా ముందుకు పోవుచున్నదో తెలిసికొనుటకు మంచి అవకాశము. ఆ సమయములో ప్రాంతముగల వారందరును ముఖ్యముగా యువతీ యువకులు ఈమహాసభయందు పాల్గొనవలసినదని ప్రార్థించుచున్నాను.

రావి. నారాయణరెడ్డి.

లీగ్ మంత్రిత్వము పోయినదాకా

బెంగాలుకు మోక్షము లేదు

న్యూఢిల్లీ ఫిబ్రవరి ౨౪

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీగారు ఢిల్లీ ఆశ్రయకాంగ్రెసుకు బెంగాల్ క్షామమును గూర్చి మాట్లాడుచు, నేటి తరుణంలో కంటె రాబోవు సంవత్సరములో పెద్దక్షామము రానున్నదనియు, అచటి విషయములను గూర్చి సరియైన వార్తలు వచ్చుట లేదనియు చెప్పిరి. రాబోవు మహాక్షామము నుండి బెంగాలును రక్షించవలెనంటే ఇప్పుడున్న మంత్రివర్గాన్ని అధికారమునుండి తొలగించవలెను కాని బెంగాలుకు మోక్షము లేదని.

వారి అభిప్రాయప్రకారము ప్రస్తుతక్షామమునకు యీ మంత్రివర్గమే కారణముగనుక వారిక ముందు అధికారమున ఉండరాదు.

కస్తూరీబాయిగారి నిర్యాణము

మహాత్మా గాంధీగారి వియోగము

భారతదేశము దుఃఖనిమగ్నము

మంగళవారము శివరాత్రి పుణ్యదినము అనాడే మహాత్మాగాంధీగారి సహధర్మచారిణి శ్రీమతి కస్తూరీబాయిగారు గుండెజబ్బుతో మూడు వారాల అవస్థపడి ౨౨ ఫిబ్రవరి మంగళవారము ఉదయము ౭—౩౫ గంటలకే పరమపదించిరి ఆమె భర్తగారితో కూడా జెయిలులో ప్రభుత్వముచే నిర్బంధింపబడియుండిరి. ఆమెకు జబ్బు చేసినప్పుడే ఆమెను వదలిపెట్టవలెనని కొంత ఆందోళనము దేశమందు జరిగెను. కాని స్థిరసంకల్పమువహించిన బ్రిటిషు సామ్రాజ్య ప్రభుత్వమువారు ఆమెను వదలకపోయిరి. తుదకు పూనాలోని ఆగాఖాను మహలులో ఖైదీగానే ఆమె మరణించెను. వారు చనిపోయినప్పుడు మహాత్మా గాంధీగారును ఆమెకుమారులగు హీరాలాల్ దేవదాసు గాంధీగారలున్నూ, హీరాలాలు కుమార్తెయున్నూ ఆమెవద్దనుండిరి. తుదిఘడియలో శ్రీమతిగారు శాంతముగా ప్రాణములను వదలిరి. అప్పుడు గాంధీగారు ప్రక్కన గాంధీగారున్నూ ఆమె కుమారులున్నూ కూర్చుండియుండిరి. తరువాత అనుప్రకారము నారాయణగారిభార్య, డాక్టరు సుశీలా నాయర్, ప్యారేలాలు, కన్ను గాంధీ మొదలగువారలుండిరి. ఆమె చనిపోవుటకు కొన్ని నిముషాలకుముందు సోదరుడగు మాధవలాల్ గోకుల్‌దాసుగారు ఆమెకు చికిత్స చేసినారు. శ్రీమతి కస్తూరీబాయిగారికి 74 సంవత్సరముల వయస్సు. ఆమె గాంధీగారికంటె ఆరునెలల పెద్ద. ఆమెకు నలుగురు కుమారులు. ఆమె భౌతికదేహమును ప్రార్థన అనంతరం గంటలకు అగ్నికర్పించిరి. చివరిమారు చూచి దేవదాసు గాంధీగారు ఆమెకు సంస్కారము చేసిరి. మహాదేవదేశాయిగారి వలెనే ఆమెకు సంస్కారము చేసియుండిరి. దాని ప్రక్కనే ఆమెను సంస్కారమొనర్చిరి. ఆమె తెల్లని ఖాదీ చీరకట్టియుండెను. ఆమెపై పసుపురంగు కప్పియుండిరి. ముఖానికిగాను కుంకుమ పెట్టియుండిరి. బంధీఖానానుండి గంటదూరములో స్మశానమేర్పాటయ్యెను. అచ్చటికి కొందరు కుమారులు బంధువులు పోలేకపోయిరి. బ్రాహ్మణ పురోహితుడు సంస్కారమంత్రాలు చదివెను.

కస్తూరీబాయిగారి భౌతికశరీరమును అగ్నిసంస్కారమునకు తీసుకొనిపోవుటకు ముందు దేహాన్ని పెట్టినప్పుడు గాంధీగారు కన్నీటిని తన చేతితో తుడుచుకొనిరి.

ఇదొక్క సంఘటనలో తప్ప తక్కిన కాలములో గాంధీమహాత్ముని నిగ్రహముతో బాల్యప్రశాంతముగా వర్తించుచున్నట్లు కనిపించిరి, ఇతరులతో మాట్లాడుచున్నారు. చితిపై ఆమె శరీరమునుంచిన తర్వాత పురోహితుడు గాంధీగారుచెప్పిన మంత్రాలు చదువుచుండిరి.

పురాణము, భగవద్గీత, బైబిలు పవిత్రగ్రంథాలనుండి కొన్ని మంత్రాలు చదివిరి. ఆశ్రమవాసులు కొందరు కొన్ని భజనలు పాడిరి. గిల్డరుగారు ఆశ్రమమునుండి ఒక మంత్రాన్ని చదివిరి. మీరాబెన్ (ఇంగ్లీషుకన్య గాంధీగారి శిష్యురాలు) ఒక ఇంగ్లీషుభక్తిగీతము పాడిరి.

తర్వాత పురోహితునితో చితాగ్ని ముట్టించుమని గాంధీగారిని అనుచున్నప్పుడు ఆనక పెద్దకుమారుడు చితిపై దండములు పెట్టుచు, చేయిపోనిచ్చి గోవిందగోవింద అనియుచ్చరించుచు దేవదాసుగారు చితిమీద నిప్పుముట్టించి ప్రదక్షిణించి తిరిగివచ్చిరి.

అగ్నిజ్వాలలు లేచెను. గాంధీగారును ఇతరులును దూరము గాపోయి ఒక చింతచెట్టు క్రింద కూర్చుండిరి.

భారతఖండమునుండి అన్ని ప్రాంతాలనుండి మహాత్మాగారికి ఓదార్పు లేఖలు తంతులు కొల్లలుగా పంపబడినవి.

శ్రీ డీ సావర్కరుగారిట్లు ప్రకటించినారు.

"తీవ్ర సంతాపమునకు గురికావలసినది. ఆమె గొప్పపతివ్రత, చల్లనితల్లి, దేవమానవ సేవలో గంభీరవృత్తి పొందినారు. భారతజాతియందే యమె దివ్యస్మరణము యుంచుకొనుచున్నాము."

భూలాభాయి దేశాయిగారిట్లన్నారు.

"ఆమె చాలా ఓర్పుతోనుండెను. ఆమె సంపూర్ణ స్వార్థరహిత. అందుచేత ఆమె ఉత్తమమాతృమూర్తి"

"ఆధునిక కాలములోని భారతసతీ మణి పోయెను. ఆమె ఆధునిక సీతా, సావిత్రి, లీలావతి" మున్నగా వారన్నారు.

"గాంధీగారికి జీవితసహచారిణి నష్టమయ్యెను. దేశానికి మాతృదేవి నష్టమయ్యెను."

ఏ. కె. ఫజ్లుల్ హక్ గారిట్లనిరి.

"మాతల్లి అంత తొందరగా వెడలిపోవునని అనుకొనలేదు. బంధీఖానాగృహములో విషాదము నిండినది విషాదమయ్యెను"

మ. వే. భూలాభాయి గారిట్లనిరి.

"సౌభాగ్యవతిగా చనిపోయినవి. మన స్త్రీలు ప్రార్థించదగినదేకదా! విషాదపూరితములో పాల్గొంటున్నాము"

శ్రీమతి కస్తూరిబాయిగారి భౌతికదేహమునకు మహాత్మాగాంధీగారు స్వహస్తముగా నేసిన ఖాదీబట్ట కప్పిరి.

శ్రీమతిగారి చితిసోమవారం ౮—౩౦గంటలవరకు రగిలెను, అంతవరకు గాంధీగారు చితివద్దనే కూర్చునియుండిరి.

బంధీఖానానుండి బయటినుండి వి, యస్, శ్రీనివాసశాస్త్రి, యస్, సి, కేల్కర్, ఆర్యే, జాన్ మేత్తా బ్రేన్, హాలీసింగు మున్నగువారు టెల్లి గ్రాములంపిరి.

శ్రీమతి కస్తూరిబాయిగారు తుదివరకు తన ప్రాణనాథుని గాంధీజీని సామీప్యమునుండి మహాత్మాగాంధీగారితోడనే కలియుండి ప్రాణము విడిచిరి.

శ్రీమతిగారి నిర్యాణము అమెరికాలోనుండి కూడ చాలా విచారము కలిగించినది, అమెరికా పత్రికలు మొదటి పత్రికలలో అగ్రస్థానమిచ్చిరి. ఇండియా ప్రభుత్వము ఏమేమోగాని దేశాలలో ఏర్పడియున్నది. సర్ కాన్పైన ఆరేసారు మాత్రము తన ప్రభుత్వచర్యలను సమర్థించినారు. బ్రిటిషుప్రభుత్వమువారు ఆమెనువదలవలెనన్నారు యుండిరట! కాని ఆమె సంతోషముతో వద్దనిరట!

భారతదేశములో అన్ని పట్టణాలలోను హర్తాళులయ్యెను, దుకాణాలు మూసిరి, ... ఆపబడెను, వ్యవహారాలాగిపోయెను, ... కాలేజీలు కట్టబడెను. బొంబాయిలో ౫౦౦ మంది సభ చేసినందుకు అరెస్టుచేసిరి. భారతదేశమునుండి యూరోప ప్రాంతమునుండి నాలుగుమూలలనుండి గాంధీగారికి సంతాప సందేశములు పంపబడినవి. తల్లిగారి అస్థిసంచయనము జేయుటకై గాను కుమారుడైన హరిదాసు దేవదాసు గాంధీలను మూడు దినాలవరకు ఆగాఖాన్ బంధీఖానాలో ఉండనిచ్చుటకు ప్రభుత్వమువారు అనుగ్రహించినారు.

సర్, తేజ్, రాయగారి స్మృతిని యిట్లనిరి, జెయిలులో ఆమె చనిపోవుట ఇండియా ప్రభుత్వము యొక్క అపకీర్తిరము గాంధీగారి వియోగమునకు భారతదేశహృదయం పరితపించుచున్నది

బజాజుబంధువులు గారిట్లనిరి.

శ్రీమతి కస్తూరిబాయిగారు నాకు రెండవతల్లిగా ఉండినది,

శ్రీమతి కస్తూరిబాయిగారి అస్థులను వారికుమారుడగు దేవదాసు రామదాసు గాంధీలు ౨౫ తేదీ నాడు సంచయనము చేసిరి (వ్రేలి). ఆ సమయమున ఆలో మహాత్మాగారున్నూ ఉన్నట్లు తెలిసెను. ఆశ్రమ భజన చేసికొని వారిని ఒక కుండలో పూజకై కొన్ని భస్మము అదనముగా ఉంచెను. వారి మరియు తల్లిగారి అస్థులతో ఆగాఖాన్ బంధీఖానానువదలిరి. పూనాదగ్గరలో ఉండిన చిన్న ఏరు పారుచుండె. అచ్చట శ్రీమతి కస్తూరీబాయిగారి అస్థులను వదలినారు. అచ్చటనే మహాదేవదేశాయిగారి అస్థులను విడిచియుండిరి.

ఢిల్లీకౌన్సిలు సభలో గుబ్బరాయ్ గారు ఆస్థాన సెనేట్లా దంపు ప్రభుత్వ వైఖరిని తీవ్రముగా ఖండించుచున్నట్లుగిరి శ్రీమతి గాంధీ మృతికై ప్రభుత్వానికి లెక్క లేకపోవచ్చును. ఒక్క సీనైనా వెనుకకు వారించవచ్చును. కాని మానవ హృదయములోని పశ్చాత్తాపము కారణమై యుండవలెను.



గోలకొండ గ్రంథాలయము

కథాలహరి. సంపాదకులు శ్రీ శివశంకర శాస్త్రిగారు ప్రకాశకులు ఆంధ్రప్రచారిణీ లిమిటెడ్. రాజమహేంద్రవరము పుటలు ౪౩౦ వెల గురూపాయిమాత్రమే.

వెల చాలాసరసము. ఇందు ఆంధ్రదేశములో ప్రసిద్ధులైనరచయితల చిన్నకథలలోని ఉత్తమకథలనుఏరికూర్చి ప్రచురించినారు సంపాదనమును సంకలనమును కావించిన శ్రీకళ్లాప జ్జుల శివశంకర శాస్త్రిగారు ౨౦౦ పుటలవిపులపీఠికను వ్రాసినారు. ఇట్టి సంపుటాలనుకి ప్రచురించనున్నారని తెలిపినారు. తక్కినరెంటిని విద్యావంతులందరు ఆతురతతో ఎదురుచూచుచుండగలరు ఇప్పుడు ముద్రితమైన ప్రథమసంపుటిలో శివశంకరశాస్త్రి, వెల్లబొబ్బులు, మంత్రి, శ్రీ శ్రీ, కొవ్వలి, పాటి అడివి, వేమల, విశ్వనాథమునిమాణిక్యం మున్నగు వారివి గణికవలున్నవి. రచయితల పరిచయము కూడా అనుబంధములో తెలిపినారు. ఈ సంకలనాభిప్రాయము చాలారమ్యమైనది. ఈప్రచురము చాలాఅవసరమైనది. అన్నివిధాలా ఉత్తమమైనదని చెప్పితే అన్నీచెప్పినట్లే.

శ్రీ మద్భగవద్గీత.

ప్రకాశకులు. శ్రీ రామకృష్ణమఠము మైలాపూరు, మద్రాసు,పుటలు ౫౦౦మించి ౫౦౦ నుంచి గ్లేజుకాగితాలు ఆకర్షకముగు కవరుతోను. వెల ౨-౦-౦ కల్దారు.

ఈకాలానికి ఈవెల చాలాసరసం ఇది తెనుగు లిపిలో ముద్రితం చక్కనిఅచ్చు. మూలశ్లోకాలు పెద్దఅచ్చులో, తెనుగు ప్రతిపదార్థం చిన్నఅచ్చువ్యాఖ్యానం మధ్యఅచ్చులో కలదు. ప్రతిపుటఅడుగున శ్లోకాలలో పదాలవిశేషార్థాలు, శ్లోకాలమూలములు ఇచ్చినారు. టీకాసారముశ్రీధరుని టీకను సరించినారు. వ్యాఖ్యానము సాధారణముగా శంకరభాష్యమున్నట్లేఅనుసరించినామని తెలిపినారు ౫౦ పుటలచక్కనిపీఠికకలదు, గీతావాక్యాలసూచనములు ప్రతిపాదములు, వేదాంతసూత్రములు ఒకపట్టికగా ఇచ్చినారు. తుదిలో వర్ణానుక్రమణిక ముద్రించినారు, ఇంతపనిచేసిన అనువాదకు లెవ్వరో ముద్రించలేదు. "పూర్ణానందనిఖిలనందనముల తో" మాకు గ్రంథము చేరినందున ఈ నిష్కామకర్మ వారిచేతనిష్పన్నమగుచున్నది.

రామకృష్ణ మఠమువారు మతవిషయములలో తెనుగువారికి గొప్పసేవచేయుచున్నారు వారి గ్రంథాలన్నియు చక్కనిభాష. చక్కనిముద్రణ, మంచికవరులతోకూడినవై యున్నవి- ఈ భగవద్గీతాగ్రంథము అనేకవిశిష్టతలతోకూడినట్టిది అంద రున్నూ దీనిని నిత్యపఠనమునకు కొనవలెను. ప్రతిగ్రంథాలయము కూడా తెప్పించుకొనవలెను.

భావార్ణవము.

కవి - సెల్లుట్లరామకృష్ణామాత్యగారు ప్రకాశకులు, చందానారాయణశెట్టి వరంగల్, పుటలు ౩౦ మించు ౧౦౦ వెల గురూ.

ఎన్నడో తిరుపతివేంకటకవులు మీసాలు పెంచి ఉభయకవిత్వాలకు మేమే నిధులము మేమే పోడి సనాడు మీసాలు గొరిగింతుము అన్నపద్యాలపై ఈనాడు సెల్లుట్లవారికి పట్టరానికోపమువచ్చింది, ఈగ్రంథమంతా దానికిజవాబు, వీరికనువారిమీగ్రుల్లా కర్రులా నిరి. కాని అతడు గ్రంథాభిప్రాయానికి వ్యతిరేకంగావ్రాసెను. "ఇది ఇంవకతొబ్బము. భారతీయులు భానిసలైయున్నారు ఇకమీసాలెందుకు" అన్నారు. సెల్లుట్లగారు వినలేదు.

ఎవడురా మాయమాత్యుల నీసడించి
కలమనడిపెడి మునగాడు తెనుగునేల

అనికండ్లుమిమిన తనఫోటోను గూడా ప్రకటించినాడు, కరుగంటివారువిశ్వనాథరాయప్రోలు లను మెచ్చుకొన్నది స్వకుతాభిమానమన్నారు, పైయిరవురుతాను మెచ్చుకొన్న రుములపేతారామమూర్తి సంకన్నడించుసింగరాచార్యులతో పోటీ చేయుటకై ఆహ్వానించినాడు రాయప్రోలువిశ్వనడలాప్పుకొంటారా లేదా? ఈ విశ్వనాథుని నియోగుతే ఆంధ్రభారతిలిఖితపట్టికనియు వైదికుల భాషాసేవ లెక్కచూలేదనియు అనవ్వాపల వల్ల దేశానికి అపకారమైనదనియు అన్నారు.

వైదికుల నొక్కననియు భట్టుత ప్ప
నరయునందరు పవ్వబ్రాహ్మణులె కాదె

* *

తిన్నయింటివాసాలకే యెన్నుచుండు
వైదికులవమ్మి యున్నాడు వాగుపడుచు
కవిగారిగైలిదాగున్నది, ఉద్దేశానికిగొంటి మనరచే
తేడ దేశభక్తిని రగుల్కొల్పు మంచిచరిత్ర
గాథలలో కవితను నడిపినధన్యశేఖరు, ఈట్టి
కవితవల్ల ఆత్మనష్టమే యెక్కువగానుండును

"జన్మనిగ్రహం".

సుఖ జాడ్యనివారణకు, జన్మనిగ్రహానికి, ఆమెరికాలో కనిపెట్టినసాధనాలు అన్నికానికలవు, అడిగి తెలుసుకొనుచున్నారు స్త్రీలకోసం 18 2-8-0 పురుషులకు 6గిటి పెట్టె రు 2-8-0 ఖర్చుపేరు

డాక్టరు ఎ. కనకరాజు, చికాకోలు

టోరీపార్టీ పార్లమెంటు సభ్యులలో నిరాశ

ప్రభుత్వపక్షానికి దెబ్బ

లండన్, ఫిబ్రవరి ౨౦

పార్లమెంటు ఎన్నికలలో పశ్చిమ డెర్బిషైర్ ప్రతినిధిగా నిలువబడిన మార్కింగ్ టన్ ప్రభువు చాలా ఓట్లు వ్యత్యాసముతో ఓడిపోయినాడు. ఈయన టోరీపార్టీకి చెందినవాడు. ఈపార్టీకి చెందిన ప్రతినిధులకే స్కాట్లండ్ మరికొందు ప్రదేశములలో గూడా ఓటమి సంభవించినందున, యీపార్టీ వారు తమ ప్రభుత్వాధికారమునకే మోసము వచ్చునేమో యని ఆందోళన పడుచున్నారు.

మార్కింగ్ టన్ ప్రభువు పక్షమున చర్చిల్ మరియు ఆట్లీగారలు స్వయముగా ప్రచారము చేసియుండిరి. అయినప్పటికి తమపార్టీ ఓడిపోయినందున యిక ముందు యెట్లు జరుగకుండా, రాబోవు యుద్ధవిరమణ సమాలోచనలందు తమ విశ్వాసనీయ్యమును చర్చిల్ గారు ప్రకటించవచ్చునని పార్లమెంటుసభ్యులు అనుకొనుచున్నారు.

పార్లమెంటు సభ్యులగు సర్ రిచర్డ్ ఆక్లాండు గారు యీఎన్నికల ఫలితములపై అభిప్రాయ మిచ్చుచు, తొమ్మిదిసంవత్సరముల కాలపరిమితి గల యిట్టి అఖిలపక్ష పార్లమెంటుపై ప్రజలకు విశ్వాస మసంపూర్ణమనుటకు యిది నిదర్శనమనిరి.

భారతదేశమునుండి సరుకులు మండిపోతూ వచ్చినై

లండన్ ఫిబ్రవరి ౨౦

"డెవియన్" అనే ఒక బ్రిటిషు వ్యాపారనావ ౧౦౦౦ మైళ్ళదాకా మండిపోతున్న సరుకులతో మహా భయంకరమైన ప్రయాణము సాగించి రేవుకు చేరింది. ౫౦౦౦ టన్నుల సరుకును తీసుకొని భారతదేశమునుండి బయలుదేరి వస్తూ యుండగా మధ్యలో ఆగ్నేయ ఆసియాకు ఒకటి బాంబులు వేయుటచే సరకులన్నియు మండిపోవ నారంభించెను. మంటలు వ్యాపించుచుంటూ ఎట్లాగైతేనేమి రేవుకు చేర్చారు తరువాత పోర్టులవారిసహాయం గా యీనావతగుల బడకుండ చేయగలిగెను.

నగురుకాంగ్రెసువాదులకు శిక్షలు

ఏలూరు ఫిబ్రవరి ౨౦

తాడేపల్లిగూడెమునందు నలుగురు కాంగ్రెసువాదులు పశ్చిమ గోదావరిజిల్లా మేజిస్ట్రేటుగారి ఆజ్ఞనుల్లంఘించి గాంధిమహాత్ముని పటముతో ఊరేగింపు జరిపి, కాంగ్రెసు కార్యక్రమము ననుసరించి పని చేయుటకు ప్రోత్సహించుటకై బహిరంగ సమాజేశము జరిపినందు నేరముపై వారికి ఒక్కొక్కరికి ౬ నెలల కఠినశిక్ష విధింపబడినది. ఈసందర్భములో అరెస్టుకావింపబడిన మరిముగ్గురు విడిచిపెట్టబడిరి. సైనిందులు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటువద్ద పునర్విచారణకై దరఖాస్తుపంపుకొనగా, జమాను మీదవారు విడిపింపబడిరి.

కాలమానము

(స్వతి,) సిరిసిల్ల ౨౦-౫-౫౩ ఫ,

ప్రతిదినము మబ్బులు పడుచున్నవి, గడచిన పక్షదినములలో కొన్ని, సిరిసిల్ల భూమిపైనున్న గడ్డి మేసిన పశువులకు కోతవ్యాధి [illegible], మామిడిపూతరాలిపోయి కాత తక్కువగా యున్నది, మరియు వరిచేలపైరులకు గంపఉడుతల రోగము, ఎర్రబొమ్మిడి, కాయురోగము మరియు పచ్చపురుగులు తగిలినవి.

ఈ కాలముకూడ పశువులకు కత్తెరగాళ్ళు అయ్యేదెక్కడలో పురుగులు పడి చేవ చేకుండెనవి, కాలిమీటలులు గల రైతులపైర్లు ఎండిపోవుచున్నవి.

నేను శ్రీ సూదేదారుగారు సిరిసిల్లకుదౌరా వచ్చెదరని తెలిసి తాడూరు, తంగళ్ళపల్లి, లక్ష్మీపురము, ముల్లారము, మస్తాబాదు, మొర్రాయిపల్లి, మద్దిగడ్డ మొదలగు గ్రామముల రైతులవిజ్ఞప్తి శ్రీవారి సముఖమున పెట్టుకొనుటకై మాపువెంట లక్ష పైగావచ్చి సాయంత్రమువరకు నరీక్షించి నిరాశ చెంది తిరిగిపోయిరి.

ఉత్తర ఈజిప్టుకు గూడా బెంగాల్ గతే పట్టింది

బ్రిటిష్ వారికేమీ బాధ్యత లేదట.

కైరో, ఫిబ్రవరి ౨౨

ఉత్తరఈజిప్టులో మలేరియావ్యాధి చాలా ప్రబలియున్నదనియు, మరణముల సంఖ్య అత్యధికముగా యున్నదనియు, యిప్పటికి బ్రిటిషు అధికారవర్గములో సంచలనం కలిగింది. జనులకు పోషణసరిగా లేనియెడల యీ వ్యాధి ప్రబలుట కవకాశము ఎక్కువ, ఉత్తరఈజిప్టునందు చాలినంత ఆహారపదార్థము [illegible] లేదని పంపకము చేయు బాధ్యత బ్రిటిష్ అధికారుల చేతులలో లేనందున, యిట్టి క్లిష్ట పరిస్థితి సంభవించినదని, వారనిరి.

ఈజిప్టునందున్న మిత్రమండలి వారి సేనలకు ఆహారపదార్థములు నష్టము చేయబడుటవల్ల స్థానిక ప్రజలకు యీగతి పట్టినదనుకొనుటకేమాత్రము వీలులేదనిరి, మిత్రమండలివారిచ్చుటకు అవసరమగు ముఖ్యమైన ఔషధములను పంపుచున్నారని అధికారులు తెలియజేయుచున్నారు.

సత్యార్థప్రకాశమునకు వ్యతిరేక ప్రచారము

ఆర్యసమాజ్ కాంగ్రెస్ వారి తీవ్రఅసమ్మతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి ౨౨

ఢిల్లీయందు సమావేశమైన ఆర్యసమాజ్ కాంగ్రెస్ వారిప్రారంభ సమావేశమునందు, ముస్లింలీగువారు సత్యార్థప్రకాశమునకు వ్యతిరేకముగా చేయుచున్నప్రచారమునకు తమఅసమ్మతిని తెలుపుచు యితరమతగ్రంథములయందు వలెనే సత్యార్థప్రకాశమునందు పరమతములకు విమర్శ మాత్రమునే లేదనిరి,

ముస్లింలీగువారి యీఆందోళన రాజకీయపు నాయకుల సాధారణము చేసుకొనియున్నదనియు, ముందుహిందువులయొక్కయు యింకా యితరమతస్థులయొక్కయు పవిత్రగ్రంథములపై దెబ్బతీయు యత్నమునకు యిది ప్రథమసోపానమనియు తెలుపుచు, కావున మొదటనుండే యీ యుద్యమమును ఆణచుట అందరిబాధ్యతయనిరి, మనకు "హిందువులందరును అందుముఖ్యముగా ఆర్యులు తమమత స్వాతంత్ర్యమును నిలబెట్టుకొనుటకు ధనప్రాణమానములనుగూడ లెక్కచేయకుండా ప్రతిఘటించవలెయుననియు, ప్రభుత్వమువారు యీ విషయమున కల్పించుకొని, ఆర్యసమాజమత స్వాతంత్ర్యమును కాపాడుకొనుగాక" తీర్మానించిరి,

నాల్గవ ఫారానికి తగని మంత్రి ప్రసంగం

⊙ రైలుడబ్బాలు, కలకత్తా చీకటి బొర్రలు
⊙ రైలు ప్రయాణం కొత్తతలపన్ను!
⊙ ఇంగ్లాండు రేట్లకంటె నాల్గంతల రేట్లున్నవి

౨౧ ఫిబ్రవరినాడు ఢిల్లీ శాసనసభలో రైల్వే రేట్ల హెచ్చింపువిషయం చర్చకువచ్చెను. సభ్యులలో చాలామంది [illegible] కాని యేమిచేస్తారు. తమతో పాటు [illegible] బల్లలో చర్చలు చూస్తున్నారు.

జమ్నాదాసు మెహతాగారిట్లన్నారు — ఈ రైల్వేలు [illegible], ప్రభుత్వ [illegible] ప్రపంచములో [illegible] ప్రభుత్వము [illegible]. మన గమనాగమనమంత్రిగారు [illegible] హెచ్చింపుజేయుటకు చూపించే కారణాలను విమర్శించుటకైనా పరీక్షించితే ఇతన్ని నాల్గవఫారములోకూడా చేర్చుకోరు. [illegible] ఇప్పటిరేట్లకే ప్రయాణీకులకు సర్వసౌఖ్యాలు [illegible] కాని రైల్లలో పొరపాటున [illegible] చూపించితే చాలును. [illegible] ప్రయాణీకులనుతీసుకుపోయే బండ్లలో పెట్టుచున్నారు, అయినా ప్రయాణీకులు కాని [illegible] వారికి తెలియదా. [illegible] ఘోరముగా [illegible] ఒక్కనాటికి మాత్రమే యీ బీభత్సస్థానములో నుండుటకు యిష్టపడుదురా? అట్లయితే యీ [illegible] ఆలోచించినచో అర్థముకాగలదు.

రైల్వే ప్రయాణాలు హిందూస్థానములో ప్రపంచమంతటికిని అగ్గువయైనట్టివి అని అంటారు. అది శుద్ధ అబద్ధం! ఇంగ్లాండులో ఏ రైల్వే రేట్లున్నవో అంతకంటె ౪౦౦ ప్రతిశతం హెచ్చుగా యీ హిందూస్థానం రైలు రేట్లు ఉన్నవి.

వి. ముఖర్జీ, బ్యానర్జీ గారిట్లనిరి —

రేట్ల హెచ్చింపు ప్రజలపై నీతి నియమము లేని భారము. అన్యాయమైన బలవంతపు సుంకము ప్రజలు అత్యధిక నష్టపడతారు. [illegible] ఏనో ప్రసంగాలు జరిగెను.

వి. సి. దత్తా గారిట్లనిరి —

ప్రయాణికుల సంఖ్య యెక్కువైపోయినది [illegible] సాధారణ ప్రయాణీకులకు [illegible] హెచ్చింపు రేటు [illegible] ప్రయాణికులపై బలవంతపుపన్నుగానున్నది.

సర్ ౼. హ, గజ్నవీ గారిట్లనిరి.

గతసంవత్సరం బడ్జెటుకాలములో గమనాగమనమంత్రి ఇకముందుసంవత్సరము రేట్లను హెచ్చించమని వాగ్దానంచేసెను. అదేమైనది? "అవసరమైతేనే ప్రయాణించేయండి" అనే ప్రచారం చేస్తున్నారుకదా. అది సరికాదు. "రైలు రేట్లు ఎక్కువగాజేయ్యండి" అనే ప్రచారం చేస్తున్నారని అనవలెను.

మాండ్లా గోండుల విపత్తు

మతాంతరులను చేయుటానికి పెద్ద ఎత్తులు

నాగపూర్, ఫిబ్రవరి ౨౫

మాండ్లాజిల్లాలోని గోండులను రోమను క్యాథలిక్ మతమునందు చేర్చుకొనుటకై అమెరికా ప్రచారక శాఖవారు గొప్పప్రయత్నము చేయుచున్నారు. గోండుల సంఘగతిమానుసారముగా [illegible] తీసుకొనకపోయిన [illegible] వారందరు అన్యమతమును స్వీకరించెదరు. అందువలన గోండుల సాంఘిక జీవితము నందు చీలిక ఏర్పడగలదు. ఎవరైనా అన్యమతమునందలి విశ్వాసముకలిగి బుద్ధిపూర్వకముగా దానిని స్వీకరించిన యెడల ఎవ్వరికీ అభ్యంతరముండదు. గాని, నిరక్షరాస్యులును, అమాయకులునైన గోండులను భ్రమపెట్టి మతాంతరులను చేయుచున్నందు [illegible] కృత్యములు [illegible] ఉపాధ్యక్షులైన ఠక్కర్ బాపాగారు మాండ్లాజిల్లాపర్యటన నివేదికయందు తెలిపిరి.

మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు అటవికజాతులలో ఉపాధ్యాయులను తయారుచేయు ట్రయినింగ్ స్కూలును నడుపుటకై క్యాథలిక్ మతప్రచారకులకు ప్రత్యేకముగా ద్రవ్యసహాయము, [illegible] ఠక్కర్ గారు మాండ్లాజిల్లాపర్యటనకు వెళ్లిరి. అప్పుడు యీ ప్రచారకులపై ఖరచుతో మతప్రచారమునే ప్రధానముగా చేస్తున్నారట.

యూరపుయుద్ధ మీ సంవత్సరము అంతముగాక పోవచ్చు

చర్చిల్ గారి యుద్ధసింహావలోకనము

వెస్ట్‌మినిస్టర్, ఫిబ్రవరి ౨౨

నేడు కామన్సుసభలో ప్రధానామాత్యులు చర్చిల్ గారు ప్రసంగించుచు,

భావిచారించుటకుగాని, సంతోషించుటకుగాని సమయముగాదు, మిక్కిలి హెచ్చరికతోను, శ్రద్ధతోను సన్నాహములు చేయవలసిన సమయము. యూరపు యుద్ధము త్వరలో ముగియగలదని గాని, హిట్లరుపని పూర్తిఅయిందనిగాని నేను ఎన్నడు భావించలేదు, ఈ సంవత్సరములో యుద్ధము అంతమౌతుందని లేదా అంతమవ్వదని నేనుగాని చెప్పున్నదు [illegible] అనిరి,

జర్మనులకిప్పటికిన్ని సైనికబలము చాలవరకు తగ్గిపోయినప్పటికిని ప్రస్తుతము వారికి ౩౦౦ డివిజనుల సైన్యమున్నది, వారందరును మనవారికంటె [illegible] సాహసముతో పోరాడగల [illegible] అధికారవర్గమునందే [illegible] వారిలో తప్పించుకుపోయిన [illegible] అధికారులున్నారు. వారిలో [illegible] యుద్ధములో [illegible].

మనముచేసిన బాంబులవల్ల వారియందుగుండు సామగ్రి కర్మాగారములకు పెద్దదెబ్బతగిలి వాటి యుత్పత్తి తగ్గిపోయినది. యింతేగాక ప్రజలలో కూడ నిరాశాభావమేర్పడి అద్ది యుద్ధకార్యముల యందును వ్యక్తమైనది. కాని మొత్తముమీద చేయుచుంతవరకు తెలుసుకొనగల్గిన ఆ దేశవిషయాలనుబట్టి హిట్లరున్ను, అతని సైనికులున్ను మంచి కట్టుదిట్టములతోయుండి ఎట్టిపరిస్థితులనైన ఎదుర్కొనడానికి సిద్ధముగాయున్నారని తెలుస్తుంది.

రష్యాలో [illegible] విరోధిపై మంచిదెబ్బలను తీయుచున్నారు. జర్మనువారు [illegible] సైన్యాన్ని కొంతయిటలీలోనికి, యుగోస్లేవియాలోనికి, మరికొంతవరకు [illegible] యుంచవలసివచ్చినందున, రష్యనులు [illegible] అని చెప్పిరి.

తరువాత బ్రిటిష్, అమెరికా విమానదళములు జర్మనీపై చేసినదాడులు, వాటివల్ల శత్రువులకు కల్గినష్టముల వివరించుచువచ్చి, యీ వివరాల యుద్ధముతరువాత ప్రారంభింప బోవు సముద్రయుద్ధమునకు పునాదివంటిది అదంతయూ [illegible] అనిరి.

జర్మనులు రహస్యాయుధములను గురించి వెల్లడి చేయుచు [illegible] సంఖ్యలో ఉపయోగించనున్నారనిరి.

ఇటలీయందలి యుద్ధమును గురించి చర్చించుచు స్టాలిన్‌గ్రాడ్, టునీషియా, [illegible] ఎంతపట్టుదలతో పోరాడెనో [illegible] రోంను కూడా రక్షించుకొనుట యున్నాడనియు, యిదివరకున్న సైన్యముగాక [illegible] జర్మనుయోధులను నానాప్రదేశములనుండి యిటలీరంగమునకు [illegible] తెచ్చి మనలను అడ్డగించెను [illegible] చర్చిల్ గారుచెప్పిరి.

[illegible] సైన్యమును [illegible] దక్షిణఇటలీకి తెచ్చి [illegible] ఎప్పటికైనా జర్మను వారితో [illegible] ఆఫ్రికాలో మిత్రమండలి సైన్యములు చాలాయున్నవనియు, [illegible] సముద్రమునుదాటించి సులభముగా యిటలీలోనికి ఎంతమందినైన తేవచ్చునని చర్చిల్ గారు తెలిపిరి.

సిద్దిపేటలో యుద్ధవిజయమున్నది

(ఒవిధి)

మెదకుజిల్లాలోని సిద్దిపేటలో "యుద్ధవిజయ దేవప్రార్థన" అట "శ్రీ పరమేశ్వరాలయ" లో [illegible] "మన ప్రభుత్వములో వారి యుద్ధవిజయ, ప్రపంచశాంతికై పంచాహ్నిక [illegible] ఘనమైన [illegible] నిర్వహించబడినవి. [illegible] నవ్యక ఫలితములు [illegible] యుద్ధవిజయం [illegible] వ్యక్తం [illegible].

కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం

అహమ్మదాబాదులో నిర్బంధింపబడినది

- సర్దార్ మహమ్మదుకు శోకంతోట
- నెహ్రూ బర్కన్ చికిత్స నాడు
- పటేలుకు పాత మూత్రరోగం

ఇంతవరకు కాంగ్రెసు (వర్కింగ్ కమిటీ) కార్యనిర్వాహకవర్గమువారిని ప్రభుత్వం [illegible] అహమ్మదాబాదు [illegible] నిర్బంధించారు. [illegible] సభలో [illegible] కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం [illegible] వారిని [illegible] బయటపెట్టినారు [illegible] మౌలానా [illegible] ఆరోగ్యము [illegible] ఆందోళన [illegible] అవసరమేమీ లేదని చెప్పారు.

మరి వల్లభాయి పటేలుగారి సంగతో, వారికి పాతమూత్రరోగం [illegible] అతని [illegible] ఆరోగ్యం [illegible] "[illegible]" అని కట్టిగారన్నారు.

[illegible] ఖాన్, [illegible] వర్లోస్ [illegible], నా డాక్టర్ [illegible] చేయించు [illegible].

చందా వివరాలు
సంవత్సరం చందా 6 పోస్టు రూపాయలు
ఆరుమాసములకు „ 3-00-0 „
విదేశీయులకు సంవత్సరపు చందా
విడి ప్రతి 0-1-0

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No. 31
Published on every Monday and Thursday· Hyderabad· Dn·
28—2—1944

సింధుహిందువుల దినగండాలు

లూటీలు, హత్యలు

కోజదాస్ యం. అడ్వానీ అనేవారు సింధ్ అబ్జర్వర్ అనే సింధు ఆంగ్లదినపత్రికలో ఇట్లు వ్రాసినారు.

కాంగ్రెసు రాష్ట్రములనుండి సింధును విభాగించి వేరేరాష్ట్రముగా చేసిననాటినుండి అచ్చటి హిందువులకు ఘోరకష్టములు ... మూడు మాదిరి చేయుచున్నారు. ... హిందువులకు అచ్చటి ముస్లిములనుండి కష్టాలు సంభవించుచూ వచ్చినవి. ... వారి ప్రాణాలు ... హత్యలవల్ల ... గాను ... కలిగినవి.

డిసెంబరు ... డిసెంబరు ... సేట్ ... డిసెంబరు ... స్త్రీల ... డిసెంబరు ... హిందూ ...

ఈవిధముగా ... ఘోరాలు జరిగినవో ... చూపించి ఇట్లు వ్రాసినారు.

నాకు తెలిసినపట్టి నిశ్చయము. తెలియనివెన్నో చెప్పనక్కరలేదు. ఈస్థితిలో సింధు హిందువులు నిద్ర లేచి జాగరణచేయుచున్నారు. ఇతర ప్రాంతాలహిందువులు సింధుహిందువులపట్ల ఏమైన సహాయము చేయగలరా?

క్రొత్తకంపెనీలకు సెలవుకావలెను.

హైదరాబాదు ఫిబ్రవరి ...

హైదరాబాదు ప్రభుత్వము ... యుద్ధానంతరము ... క్రొత్త కంపెనీలు ...

వివిధ వార్తలు

...

జాబులు

గోలకొండపత్రిక సంపాదకులకు

అయ్యా! నేను మహారాష్ట్రప్రాంతములో ... గ్రామములో ప్రభుత్వమువారి "కార్మిక కల్యాణకార్యాలయము"లో పనిచేయుచున్నాను. నిజామునేటులోవున్న నామిత్రుల కొందరిని కలుసుకొనుటకు ... వచ్చినాను. ... గ్రామాలలోవున్న నామిత్రులను కలుసుకొని వారితో ... కార్యమునుగురించి, గ్రామపునర్నిర్మాణమునుగురించి చర్చించినాను. ...

ఇట్లు, గొట్టిపాముల సిద్దేశ్వర్
C/o ... కొల్లాపురం

ఆహ్వానసంఘము

...

వేలకొలది ప్రేక్షకుల నాకర్షిస్తున్నది

సారధివారి

పంతులమ్మ

నేటిరాత్రి

దైరెక్టరు
జి. రామబ్రహ్మం

పాత్రధారులు
రాజ్యం
పార్వతీబాయి
సీతాదేవి
...
సీతాపతిరావు

సముద్రాలవారి
మాటలు
పాటలు

అధికారుల దౌర్జన్యం, స్త్రీలయెడ సంఘసంకుచిత దృష్టి, తత్ఫలితంగా ఎందరు అమాయక వ్యక్తులు కష్టాలపాలౌతారో ప్రకటించిన చిత్రము పవిత్రప్రేమ ...

చిత్రా టాకీస్

కింగ్సువే — సికిందరాబాదు.

మ. మ. వ. నిజాంస్టేట్ రైల్వే

నోటీసు

1వ మార్చి 1944 బుధవారము నాటినుండి హైదరాబాదు యం౹జి. — మన్మాడు సెక్షనులో 33 అప్, మరియు 34 డౌన్ప్యాసింజర్లున్ను, నిజామాబాదు-బోధన్ మధ్యన యున్న నెం 49 నుండి 58 వరకు మిక్స్డు రైళ్లున్ను, యీ క్రింది కాలమాన్పులతో నడుచుండును,

హైదరాబాదు యం జి. — మన్మాడు సెక్షన్

		32	34			31	33
		ప్యాసింజరు	ప్యాసింజరు			ప్యాసింజరు	ప్యాసింజరు
హైదరాబాదు యం. జి.	పోక	16 12	06-00	మన్మాడు	పోక	15-00	02 48
				జాల్నా	రాక	20-15	07-31
సికింద్రాబాదు	రాక	16 42	06-25		పోక	20-30	07-43
	పోక	17-37	06-48	పర్భిని	రాక	23-14	10-22
నిజామాబాదు	రాక	22-36	11-18		పోక	22-19	10-27
	పోక	22-48	11-32	పూర్ణా	రాక	23-58	11-09
పూర్ణా	రాక	02-35	15-24		పోక	00-11	11-27
	పోక	02-53	15-42	నిజామాబాదు	రాక	03-50	15-19
పర్భిని	రాక	03 28	16-25		పోక	04-02	15-31
	పోక	06 38	16-35	సికింద్రాబాదు	రాక	09-14	20-02
జాల్నా	రాక	06-21	19-32		పోక	09-38	20-28
	పోక	05-33	19-44	హైదరాబాదు యం. జి.	రాక	0?-58	20-40
మన్మాడు	రాక	11-30	00-45				

ఈక్రింది స్థలములలో రైళ్లు ఆగుట, ఆగకుండా చేయుట జరిగినది

రైలు నెం	ఆగకుండా చేయబడినవి
నెం 34 డౌన్	బ్రాహ్మణపల్లి
నెం 33 అప్	దినగాం, సార్వాడి, కోసి, రంజని, కెర్నాపల్లి, తల్లుక్, బ్రాహ్మణపల్లి
రైలు నెం	ఆగునట్లు చేయబడినవి
నెం 33 అప్	ధారావా

నిజామాబాదు — బోధన్ సెక్షన్

		50	52			49	51
		మిక్స్డు	మిక్స్డు			మిక్స్డు	మిక్స్డు
నిజామాబాదు	పోక	06 00	17 40	బోధన్	పోక	08-50	20-?
బోధన్	రాక	08-10	19-35	నిజామాబాదు	రాక	10-45	22-?

2. ఆఖరు తేదినుండి అనగా 1 మార్చి 1944 నుండి నెం 12 డౌన్ ప్యాసింజరు యీక్రింది కాలములలో నడుచును

12 డౌన్ ప్యాసింజరు

హైదరాబాదు యి. జి.	పోక	19-17
సికిందరాబాదు	రాక	19-48
	పోక	20-18
కాజీపేట జంక్షన్	రాక	28-10

3. ఈమార్పులకారణమున స్థానిక రైళ్ళ రాకపోకల కాలములలో కొద్దిమార్పులు జరిగినవి.

పూర్తి వివరములకు స్టేషనులలోని టైము టేబిలును చూడండి.

ఆర్. హైదరీ
ఆక్టింగు చీఫ్ ట్రాన్స్పోర్టు సూపరింటెండెంటు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Pratap Reddy, B.A. B.L.